# క్రైం కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం    తెలుగు దిన పత్రిక

సంపుటి : 01    సంచిక : 68    ప్రకాశం, ఆదివారం    07- 12 - 2025    పేజిలు : 4    వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు


98497 07349


## జాతీయ స్మారక చిహ్నాలు - ప్రదేశాలు అభివృద్ధిపై ఒంగోలు ఎంపీమాగుంట ప్రశ్న



**ఒంగోలు క్రైమ్ కౌంటర్ ప్రతినిధి,దేశం** ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జాతీయ గుర్తింపు పొందిన స్మారక చిహ్నాలు, చేర్చవలనవి, తొలగించవలసినవి, తోలగించినవి, అభివృద్ధికి నిధులు, నిర్వరణ - పునరుద్ధరణ చర్యలు, ప్రైవేటు సంస్థల నిర్వహణ, అభివృద్ధి చర్యలను గురించి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు, మాగుంటశ్రీనివాసులురెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్ర పర్యాటక శాఖ మంత్రి, గజేంద్ర సింగ్ షెకావత్సమాదానమిస్తూ %-%పురావస్తు సర్వే ఆఫ్ ఇండియా వారు ఉర్తించిన పురాతన స్మారక చిహ్నాలు - పురావస్తు ప్రదేశాలు దేశంలో 3,685 వుండగా, ఆంధ్రపదేశ్ లో 135 వున్నాయని, వీటి గుర్తింపు నిరంతర ప్రక్రియ అని, 2023 లో ఉత్తరాఖండ్ లో ఒడిషా లో 1, 2024 లో హర్యానాలో 2, 2025 లో ఒడిషా లో 1, జార?ండ్ లో 1, ఉత్తరప్రదేశ్ లో 1, మిజోరాం లో 1 గుర్తించి లిస్టు లో కలుపబడగా, 2025 లో ఢిల్లీ లో 3, హర్యానాలో 2, మధ్యప్రదేశ్ లో 1, రాజస్తాన్ లో 2, ఉత్తరాఖండ్ లో 10 లిస్టు నుండి తొలగించబడ్డాయని తెలిపారు.పురాతన స్మారక చిహ్నాలు పురావస్తు ప్రదేశాలు అభివృద్ధికి 2020-21 నుండి 2024-25 వరకు ఆంధ్రప్రదేశ్ లోని అమరావతికి రూ.33.12 కోట్లు ఖర్చు చేయడం జరిగిందని తెలిపారు. దేశం మొత్తంలో ప్రైవేటు సంస్థల నిర్వహణ క్రింద మొత్తం 29 స్మారక చిహ్నాలు - ప్రదేశాలు వుండగా, ఆంధ్రప్రదేశ్ లో ఏమీ లేవని తెలిపారు.పురావస్తు సర్వే ఆఫ్ ఇండియా వారు ప్రపంచ వారసత్వ - అంతర్జాతీయ మ్యూజియం గణతంత్ర, స్వాతంత్ర్య దినోత్సవాల నాడు మరియు గాంధి జయంతి నాడు సాంస్కృతిక తదితర అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు, స్మారక చిహ్నాలు ప్రదేశాలు వద్ద త్రాగు నీరు, మరుగుదొడ్లు, బెంచీలు మొదలగు అవసరాలు ఏర్పాటు చేస్తుందని ఆయన తెలియజేశారు.

## గ్రామీణ ప్రాంతాలలో పర్యాటక వృద్ధికి గృహా వసతులు పెంపుపై ఎంపీమాగుంట ప్రశ్న



**ఒంగోలు క్రైమ్ కౌంటర్ ప్రతినిధి,దేశం** , ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాలలో పర్యాటక అభివృద్ధికి గ్రామాలలో ఇళ్ళలో పర్యాటకులకు వసతి పెంపుదలకు ప్రభుత్వ పధకాలు, నమోదయిన ఇళ్ళు, ఇళ్ళ యజమానులకు శిక్షణ, ఆర్ధిక సహాయాలు, వసతులపై మోడల్ విధానం, కేటాయించిన %-% వాడిన నిధులు గురించి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు, మాగుంట శ్రీనివాసులురెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్ర పర్యాటక శాఖ మంత్రి, గజేంద్ర సింగ్ షెకావత్ సమాదానమిస్తూ %-%ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాలలో పర్యాటకం పెంపుదలకు ప్రధాన్ మంత్రి జన్ జాతీయ ఉన్నత్ గ్రామ అభియాన్ పథకాన్ని అమలుచేయుచున్నదని, ప్రతి రాష్ట్రానికి రూ. 5 కోట్లు వరకు నిధులు ఇవ్వబడునని, ఈ పధకం క్రింద ఆరు గ్రామాల పరిధిలో ఒక గ్రామంలో 5 నుంచి 10 ఇండ్లకు అనుమతించబడునని తెలిపారు.కేంద్ర పర్యాటక శాఖ ఇంక్రిడిబిల్ ఇండియా హెూంస్టే యస్టాబ్లిష్మెంట్ పథకం క్రింద గ్రామాలలో నమోదుబడిన ఇళ్ళను గోల్డ్ మరియు సిల్వర్ వర్గాలుగా నమోదు చేస్తుందని వసతులు తదితర ఏర్పాట్లపై అన్ని మార్గదర్శకాలను ఇళ్ళ యజమానులకుతెలియజేస్తుందని తెలిపారు. దేశం మొత్తంలో గ్రామీణ ప్రాంతాలలో పర్యాటకుల కొరకు 4,880 ఇళ్ళు నమోదుకాగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 26 నమోదయ్యాయని దేశం మొత్తంలో రూ.897 లక్షలు మంజూరు కాగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రూ.23 లక్షలు మంజూరు కాబడినదని ఆయన తెలియజేశారు.

## సచివాలయాన్ని తనిఖీ చేసిన ఏంఎల్ ఏ ఇంటూరి నాగేశ్వరావు



**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి లింగసముద్రం,** మండలం లోని మొగిలిచర్ల గ్రామ సచివాలయాన్ని ఏం ఎల్ ఏ ఇంటూరి నాగేశ్వరరావు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అటెండెన్స్ రిజిస్టర్ పరిశీలించి, సిబ్బంది డ్యూటీలను అడిగి తెలుసుకున్నారు. సచివాలయానికి వచ్చిన అర్జీలు, వాటి వివరాలను పరిశీలించారు. సచివాలయ సిబ్బంది, ప్రజలకు జవాబుదారీగా పనిచేయాలని ఆయనసూచించారు. పనుల కోసం ప్రజలను పదేపదే తిప్పుకోకుండా, వాటి పరిష్కారాల గురించి బాధ్యతగా పనిచేయాలని అన్నారు. సిబ్బంది నిర్లక్ష్యంపై ప్రజల నుంచి చిన్న ఫిర్యాదు వచ్చినా చర్యలను తీసుకుంటామని హెచ్చరించారు. ఇంకా సచివాలయ పరిధిలో అమలవుతున్న పథకాలు, పెండింగ్ అర్జీలపై సిబ్బందితో చర్చించారు.

## అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు



**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి టి. నాగ బ్రహ్మం కందుకూరు రూరల్** ,భారత రత్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి మాచవరం లో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలోశనివారంజరిగింది. మోడల్ ప్రైమరి స్కూల్ హెచ్ఎం ఏవి రావు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పద్మజమేడం, దయవతి, నాగమణి , పవన్ విద్యార్థిని విద్యార్థులు అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలను వేసి నివాళులు అర్పించారు. ఏవీ రావు మాట్లాడుతూ అంబేద్కర్ ఒక్క దళిత బహుజనులకే కాకుండా అగ్రవర్ణ పేదలకు కూడా అన్నిట్లో రిజర్వేషన్లు ఓటు హక్కు కలిపించిన ఆశాజ్యోతి అని కొనియాడారు. పాఠశాలలో ఉచితంగా చదువుకుంటున్నాం అంటే అది ఆయన రాసిన రాజ్యాంగం ఫలితమేనని అన్నారు. దయవతి మేడం మాట్లాడుతూ అంబేద్కర్ వ్రాసిన రాజ్యాంగం ప్రకారమే ఉచిత నిర్భంద విద్య అందుతుందని అన్నారు. వారి ఆశయాలు కొనసాగించడం అంటే వారు చెప్పిన రాజ్యంగా ప్రకారం నడుచుకుని గొప్ప గొప్ప వ్యక్తులు గా తయారైనప్పుడే వారి ఆశయాలు కొనసాగించిన వారమౌతామని తెలిపారు. అనంతరం యువజన సంగం వారు విద్యార్థిని, విద్యార్థులకు నోట్సు, పెన్నులు, పెన్సిల్లు, పలకలు అందచేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం సభ్యులను హెచ్ ఎం గ్రామస్తులు అభినందించారు.

## ఉత్తమ సేవలు అందించిన హెూంగార్డులకు సన్మానము జిల్లా ఎస్పీఅజిత వేజెండ్ల



**నెల్లూరు, కంచర్ల మల్లికార్జునరావు క్రైమ్ కౌంటర్ ప్రతినిధి,** హెూంగార్డ్స్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా నెల్లూరులోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో జరిగిన పరేడ్ కార్యక్రమంలో విధులలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను కందుకూరు పట్టణ పోలీస్ స్టేషన్ లో పనిచేసే షేక్ నజీర్ హుస్సేన్ ,ఎదురూరి చెన్నకేశవాచారి లను జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల మెమొంటోలతోసత్కరించారు. ఈ సందర్భంగా కందుకూరు పోలీస్ అధికారులు , పట్టణ ప్రజలు వారిని అభినందించారు.

## తప్పిపోయిన నాలుగు సంవత్సరాల పాపను మార్కాపురం సీఐ ఆధ్వర్యంలో పాపను తల్లిదండ్రులకు క్షేమంగా అప్పగించిన మార్కాపురం పోలీస్ వారు




**క్రైమ్ కౌంటర్ న్యూస్.ప్రకాశం జిల్లా.** మార్కాపురం పట్టణంలో తప్పిపోయిన నాలుగు సంవత్సరాల పాపను మార్కాపురం సీఐ ఆధ్వర్యంలో పాపను తల్లిదండ్రులకు క్షేమంగా అప్పగించిన మార్కాపురం పోలీస్ వారు శనివారం రోజున ఉదయం సుమారు 10 గంటల సమయంలో ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతంలో సుమారు నాలుగు సంవత్సరాల పాప తప్పిపోయి తిరుగుచుండగా గుర్తించిన మార్కాపురం పోలీస్ వారు పాపను విచారించగా సరైన సమాధానం చెప్పకపోవడంతో మార్కాపురం పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి మార్కాపురం సిఐ , సూచనల సలహా మేరకు వాట్సాప్ గ్రూపులలో పాప ఫోటోను షేర్ చేసి పాప ఆచూకీ తెలిసినవారు మార్కాపురం పట్టణ పోలీస్ స్టేషన్ కు వచ్చి తీసుకు వెళ్ళవలసినదిగా వాట్సాప్ గ్రూపులలో సమాచారం తెలియజేసినారు తద్వార వెంటనే పోలీసుల చర్య వలన పాప పేరు నక్క హేమ ప్రియ తండ్రి ప్రసాదు బోడపాడు గ్రామం అని తెలుసుకొని పాప మేనమామ , అయినటువంటి శ్రీరామ్ నరసింహారావు పోలీస్ స్టేషన్ కి రాగా వారిని మార్కాపురం సిఐ ఆధ్వర్యంలో విచారించి నక్క హేమ ప్రియ పాపని వారి మేనమామ గారు అయినటువంటి శ్రీరామ్ నరసింహారావు ,కి మార్కాపురం సిఐ ఆధ్వర్యంలో అప్పగించడం వలన పాప బంధువులు మార్కాపురం పోలీస్ వారికి కృతజ్ఞతలు తెలియజేసినారు....

## డాక్టర్ అంబేద్కర్కు ఘన నివాళి అర్పించిన బా జ పా జనసేన శ్రేణులు.



**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** పట్టణంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని వారి విగ్రహానికి పూలమాల వేసి ఘనమైన నివాళి అర్పించి భారత రాజ్యాంగ నిర్మాణంలో వారి పాత్రను కొని ఆడడం శనివారం జరిగి%శీ%ది. ఈ కార్యక్రమంలో భాజపా నాయకులు గట్టమనేని హరిబాబు , జొన్నాదుల రాఘవయ్య మన్నేపల్లి వరప్రసాద రావు జగన్నాథం వైకుంఠం ముప్వల భూషయ్య జొన్నాదుల సురేష్ అమలనాదుని మాల్యాద్రి నాయుడు తానికొండ కోటయ్య డాక్టర్ బి.వి రమణ దుంప పొడి శివ మహేశ్వరరావు జనసేన నాయకులు శిఖ తిరుపాలుకూటగుండ్ల కళ్యాణ్ వంశీ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు చీరలపంపిణీ కార్యక్రమం.. ఏ డి ఏ డాక్టర్ కే బ్రహ్మయ్య



**ఒంగోలు క్రైమ్ కౌంటర్ ప్రతినిధి,** అద్దంకిలో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మహిళలకు చీరలను ఏడిఏ డాక్టర్ కె. బ్రహ్మయ్య శనివారం పంపిణీ చేశారు. ఆయన చిత్రపటానికి పూలమాలలను వేసి నివాళులను అర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## అన్నప్రసాదం, క్యూలైన్లలో తనిఖీలు ఏం ఎల్ ఏ



**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి పోకూరి మాల్యాద్రి వలేటివారిపాలెం,** మండలం లోని మాలకొండపై వెలసిన శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహస్వామిని ఏం ఎల్ ఏ ఇంటూరి నాగేశ్వరరావు శనివారం దర్శించుకున్నారు. నియోజకవర్గ ప్రజలను చల్లగా చూడాలంటూ స్వామి, అమ్మవార్లకు ప్రత్యేకపూజలు చేశారు. అంతకుముందు పండితులు, అధికారులు ఆయనఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ప్రధానంగా అన్నప్రసాదం తయారీ కేంద్రాన్ని ఆయన తనిఖీ చేసి పదార్థాల నాణ్యత పరిశీలించారు. రుచి, శుచిగా ఉండేలా పదార్థాలు తయారు చేయాలని, వచ్చిన భక్తులందరికీ అన్న ప్రసాదం అందేలా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు పదేపదే సూచించారు. అన్న ప్రసాద విషయంలో భక్తుల నుంచి ఫిర్యాదులు వస్తే ఊరుకునేది లేదని సుతిమెత్తగా హెచ్చరించారు.

క్యూలైన్లో భక్తులతో ఆయన మాట్లాడుతూ, మాలకొండపై ఏర్పాట్లు ఎలా ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. భక్తుల రద్దీకి తగ్గట్లుగా దర్శన ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఇంకా కొండపై పలు ప్రాంతాలను పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో చంద్రశేఖర్, నేటి వారి పల్లి మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహం, పార్టీ నాయకులు కాకుమాని హర్ష, ప్రగడ శ్రీనివాసులు, కామినేని అశోక్, ప్రగడ మోహన్ ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మి ఇన్‌స్టిట్యూట్ ఫిజియోథెరపీ కాలేజీ తొలి స్నాతకోత్సవం..

ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి



**కావలి మల్లికార్జున రావు క్రైమ్ కౌంటర్ ప్రతినిధి,**పట్టణంలోని శ్రీ లక్ష్మి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ %-% కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపీలో తొలి ఫిజియోథెరపీ స్నాతకోత్సవం వార్షికోత్సవ వేడుకలు ఘనంగాశనివారంనిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏం ఎల్ ఏ ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు %శ్రీ%..కళాశాలకు విచ్చేసిన ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డికు విద్యార్థినీ%-%విద్యార్థులు, పూర్ణకుంభంతో హారతులతో స్వాగతం పలికారు. అనంతరం శ్రీ సిద్ధి విఘ్నేశ్వర స్వామి పూజతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి,ఆర్డీవో వంశీకృష్ణ కలిసి జాతీయ గీతాన్ని ప్రారంభించడం ద్వారా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఆయన చేతుల మీదుగా తొలి బ్యాచ్ ఫిజియోథెరపీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లు అందజేశారు. ఆయన మాట్లాడుతూకావలిలో ఫిజియోథెరపీ కళాశాల స్థాపించి తొలి స్నాతకోత్సవాన్ని నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉంది. విద్యార్థులను ఈ స్థాయికి తీసుకొచ్చిన యాజమాన్యానికి తల్లిదండ్రులకు అభినందనలు,కావలిలో అత్యుత్తమ ఫిజియోథెరపీ విద్య అందిస్తున్నారు. ఫిజియోథెరపీ సేవలకు ప్రస్తుత కాలంలో విపరీతమైన అవసరం ఉంది," అని అభినందనలు తెలిపారు.కావలిలాంటి ప్రాంతంలో మొదటి వృత్తి విద్యా సంస్థను ఏర్పాటు చేయడం గర్వకారణం. ఈ బ్యాచ్ విద్యార్థులను క్లినికల్ శిక్షణలో దగ్గరగా గమనించాను. వారికి ఉన్న నైపుణ్యం కళాశాల యాజమాన్యం, డాక్టర్ మాధవరెడ్డి నేతృత్వం, అధ్యాపకుల అంకితభావానికి నిదర్శనం," అని అన్నారు."2001లోనే కావలిలో ఫిజియోథెరపీ వైద్యాన్ని పరిచయం చేసి, వైద్య విద్యను ప్రజలకు చేరువ చేశారు. ఇది ఎంతో ప్రశంసనీయం," అని అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పల్లెల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామన్న ఎమ్మెల్యే ఇంటూరి

**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి లింగసముద్రం,** మండలం లోని మేదరమెట్లపాలెం గ్రామంలో కొత్తగా నిర్మించబోయే పంచాయితీ కార్యాలయ భవనానికి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శనివారం శంకుస్థాపన చేశారు. రూ 32 లక్షల రూపాయల ఉపాధి హామీ పథకం నిధులతో ఈ పంచాయతీ భవనాన్ని నిర్మిస్తున్నారు. కార్యక్రమానికి విచ్చేసిన ఆయన కు గ్రామస్తులు, అధికారులు ముందుగా ఘనస్వాగతం పలికారు. మొదటి ఇటుక పేర్చి, కొబ్బరికాయ కొట్టి పనులకు శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో పల్లె సీమల్లో అభివృద్ధి జోరుగా సాగుతుందని చెప్పారు. గత వైసిపి హయాంలో గ్రామాల పరిస్థితి దారుణంగా ఉండేదని, కనీసం తట్ట మట్టి కూడా పోసిన పాపాన పోలేదని ఎమ్మెల్యే విమర్శించారు. వీధిలైట్లు మార్చడానికి కూడా డబ్బులు లేనివిధంగా, పంచాయతీ ఖాతాలు నిధులన్నీ పక్కదారి మళ్ళించారని విమర్శించారు. కూటమి ప్రభుత్వంలో 15వ ఆర్థిక సంఘం నిధులను నేరుగా పంచాయతీలకు విడుదల చేయగా, గ్రామాల్లో సిసి రోడ్లు, సైడ్ కాలువల నిర్మాణం, ఇతర అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా జరుగుతున్నాయని చెప్పారు. ఈ 17 నెలల కాలంలో ప్రతి మండలంలో మూడు కోట్ల రూపాయల విలువైన సిసి రోడ్ల నిర్మాణం పూర్తి చేసుకున్నాయని, మండలానికి తాగునీరు మరో రెండు కోట్లు చొప్పున నిధులు విడుదలయ్యాయని ఎమ్మెల్యే నాగేశ్వరావు తెలిపారు. పంచాయతీలకు వస్తున్న నిధులలో, ప్రతి పైసా ప్రజలకు ఉపయోగపడేలా ఖర్చు చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కట్ట శ్రీనివాస్ పంచాయతి రా డి ఈ చంద్రమౌళి, ఎన్ఆర్జిఎస్ ఇన్చార్జి ఏపిడి



బాబురావు పంచాయతీరాజ్ ఏఈ శ్రీరామ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు కూరపాటి భాస్కరరావు, గ్రామ సర్పంచ్ మాధవి, పార్టీ నాయకులు శ్రీనివాసులు, గొర్రెపాటి మల్లికార్జున షేక్ మౌలాలి పొంతగాని ఆదిశేషయ్య, యం. వెంకటేశ్వర్లు, షేక్ మస్తాన్ భాష, షేక్ ఖాజావలి చిట్టాపత్తిన సోమయ్య, మర్లపాటి ప్రసాద్ రావు, గనిపినేని వినీత్, సోంపల్లి మనోహర్, మద్దెల రామారావు, గొర్రెపాటి సాంబయ్య, సయ్యద్ నాయబ్ రసూల్, షేక్ రఫీ, కరిముల్లా, గొల్లపల్లి వెంకటేశ్వర్లు, కంకణాల సుబ్బు నాయుడు గాలంకి ప్రసాద్, నాగేశ్వరరావు అల్లం సుబ్బారావు, బాసం ప్రసాద్ మరియు కూటమి పార్టీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమ సమాజ అభివృద్ధికి కృషి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎమ్మెల్యే ఇంటూరి




**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,**ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి వేడుకలు శనివారం జరిగాయి. సమ సమాజ స్థాపనకు పేదవర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషిచేసిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నీ ఏం ఎల్ ఏ ఇంటూరి నాగేశ్వరరావు కొనియాడారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలోడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి ఆయన పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ చేసిన కృషిని కొనియాడారు. సమాజంలో వెనుకబడ్డ వారికి హక్కులు ఉంటాయని, వాటి ద్వారానే రాజ్యాధికారం పొందవచ్చని అంబేద్కర్ భావించి, రాజ్యాంగ రూపకల్పనకు శ్రీకారం చుట్టారని అన్నారు. ఫలితంగానే నేడు రిజర్వేషన్ ఫలాలు పొందుతున్నారని తెలిపారు. ఆ సేవలకు గుర్తుగానే ప్రతి గ్రామంలో అంబేద్కర్ విగ్రహాలను ఏర్పాటు చేసి, ఇప్పటికీ ఆయనను దేవుడిగా కొలుస్తున్నారని అన్నారు. అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చే విధంగా, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పథకాలు అమలు చేస్తున్నారని స్పష్టం చేశారు. సమాజంలో ప్రతి ఒక్కరు అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, చిలకపాటి మధుబాబు, చదలవాడ కొండయ్య, బెజవాడ ప్రసాద్, రాయపాటి శ్రీనివాసరావు, షేక్ రఫీ, గోచిపాతల మోషే, పులి నాగరాజు, రెబ్బవరపు మాల్యాద్రి, కోటపూరి శ్రీనివాసరావు, సుదర్శి శ్యామ్ ప్రసాద్, చనమాల శ్రీధర్, పాలేటి కోటేశ్వరరావు, డిసిహెచ్ మాలకొండయ్య, షేక్ రూబీ, షేక్ సలాం, ముచ్చు శ్రీనివాసరావు, షేక్ అహమద్ బాషా, చుండూరి శ్రీను, దార్ల శ్రీను, గేరా నరేష్, లెనిన్, సవిడిబోయిన కృష్ణ, గుమ్మ శివ, ఉమ్మనేని సుబ్బారావు, షేక్ రూబీ, చంటి, షేక్ మూస ఇతర నాయకులు పాల్గొన్నారు.


# కేసులు పరిష్కారమయ్యే దానికి కృషి చేయాలి..

**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** బార్ అసోసియేషన్ న్యాయవాదులు మరియు పోలీసులతో సమావేశమైన సీనియర్ సివిల్ జడ్జి మరియు మండల లీగల్ సెల్ అథారిటీ చైర్మన్ ఎమ్.శోభ ఈనెల 13వ న జరగనున్న జాతీయ మెగా లోక్ అదాలత్ లో రాజీ పడదగిన సివిల్, క్రిమినల్ కేసులతోపాటుగా బ్యాంకు మున్సిపాలిటీ రెవెన్యూ కు సంబంధించిన కేసులను ఎక్కువగాపరిష్కారమయ్యేందుకు కృషి చేయాలని కందుకూర్ సీనియర్ సివిల్ జడ్జి , మండల లీగల్ సెల్ అథారిటీ చైర్మన్ ఎం శోభ కందుకూరు బార్

అసోసియేషన్ న్యాయవాదులు డివిజన్ పోలీసులతో సమావేశమై మాట్లాడారు. భారత అత్యున్నత న్యాయస్థానం రాజీమార్గంలో కేసులను పరిష్కరించుకోవటాన్ని రాజమార్గంగానే పరిగణిస్తుందని కక్షిదారులకు ఈ విషయాలను తెలియపరచి వివాదాలు పరిష్కరించుకోటానికి న్యాయవాదులు పోలీసులు తగిన కృషి చేయాలని అన్నారు.సివిల్ ధావాలతో పాటు క్రిమినల్ కేసులు రాజీ పడ వచ్చునని తెలిపారు.

అడిషనల్ మున్సిప్ మెజిస్ట్రేట్ నిఖిల్ రెడ్డి

అడిషనల్ మున్సిపల్ మెజిస్ట్రేట్ నిఖిల్ రెడ్డి మాట్లాడుతూ సివిల్ ధావాలతోపాటు ఇరు పార్టీలు రాజీపడి క్రిమినల్ కేసులను కూడా ఈ లోక్ అదాలత్ లో



పరిష్కరించుకోవచ్చని అన్నారు. కేసులను ఎంత త్వరగా పరిష్కరించుకుంటే కక్షిదారులకు అంత ఉపశమనం త్వరగా లభిస్తుందని తెలిపారు.ఈ సమావేశంలో గుడ్లూరు కందుకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు అందరూ పాల్గొన్నారు. బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వి. శ్రీధర్ నాయుడు, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ బెజవాడ కృష్ణయ్య, న్యాయవాదులు టీ తిరుమలరావు, బివి మురళీకృష్ణ, బి సాయి శంకర్, ఎస్ పవన్ కుమార్, ఎస్. కె సంషుద్దీన్, ఏ.వి సుబ్బరామయ్య, వై ఎలమందరావు, పి సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేడ్కర్‌కు ఘన నివాళి



ప్రపంచ మేధావి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని ఎమ్మెల్యే కందికుం ట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. అంబేడ్కర్ వర్ధంతి సందర్భంగా శని వారం కదిరి పట్టణంలోని అంబేడ్కర్ సర్కిల్‌లో అంబేడ్కర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఆయనతోపాటు మాజీ ఎమ్మెల్యే ఎంఎస్ పార్థసారథి, జన సేన నియోజకవర్గ ఇనచార్జ్ భైరప్రసాద్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన డైరెక్టర్ ఫర్వీనాబాను, పలువురు నాయకులు, కార్యకర్తలున్నారు. అలాగే ధర్మవరం పట్టణంలోని కళా జ్యోతి సర్కిల్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి టీడీపీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు కేశగాళ్ల శ్రీనివాసులు పూలమాల వేసి నివాళుల ర్పిం చారు. టీడీపీ నాయకులు మొండి శీన, ఆదినారాయణ, నరసింహ, న వీన, ఇబ్రాయిల్, శివ, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా వైసీపీ ఎస్టీసెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దేవరకొండ రమేశ, రాష్ట్ర కార్యదర్శి చౌడప్ప తదితరులు అంబేడ్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.బుక్కపట్నంలో మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ స్థానిక నాయకులు బుక్కపట్నంలోని పోలీస్‌స్టేషన వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. టీడీపీ జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, మాజీ ఎంపీపీ బాలు, బు లగుండ్ల శ్రీనివాసులు, రాష్ట్ర కురుబ కార్పొరేషన డైరెక్టర్ గొర్ల కృష్ణ కేసాని ఆదినారాయణ, కరణం శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు. అలాగే కదిరిలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద మాల మహానాడు నాయకులు, అంబేడ్కర్ సేవా సమితి నాయకులు నివాళులర్పించారు. ఆర్టీసీ డిపో ఆవరణంలో ఏపీపీటీడీ ఆద్వర్యంలో డిపో మేనేజర్ మైనుద్దీన, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పెద్దన్న తదితరులు అంబేద్కర్ చిత్రపటా నికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అదేవిశంగా నంబులపూలకుంటలోని నాగులకట్ట సమీపం లో, తహసీల్దార్ కార్యాల యంలో అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళ్లు అర్పించారు. అలాగే ము దిగుబ్బ, అమడగూరు, గాండ్లపెంట, నల్లచెరువు, నల్లమాడ, ఓబుళ దేవర చెరువు, తనకల్లు తదితర మండలకేంద్రాల్లో, తనకల్లు మండలంలోని వంకపల్లి గ్రామంలో అంబేడ్కర్ వర్ధంతిని నిర్వహించారు.

# ప్రతిపక్షాలపై విమర్శలు మాని అభివృద్ధిపై దృష్టి పెట్టండి...

## కూటమి ప్రభుత్వానికి సూచించిన సయ్యద్ గౌస్ మోహిద్దీన్...



**క్రైమ్ కౌంటర్ న్యూస్....ప్రకాశం జిల్లా... వైసీపీ మైనారిటీ రాష్ట్ర అధికార ప్రతినిధి...** మార్కాపురం పట్టణంలోని షాదీ ఖానా నిర్మాణం పూర్తిచేయాల్సింది పోయి మార్కాపురం లో కూటమి నాయకులు ప్రతిపక్షాలపై విమర్శలు చేయడం మానుకోవాలని వైసీపీ మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ శనివారం నాడు ఒక ప్రకటన లో సూచించారు. ఈ సందర్భంగా సయ్యద్ గౌస్ మోహిద్దీన్ మాట్లాడుతూ వైసీపీ హయాంలో రెండేళ్లకు పైగా కరోనా ప్రభావంతో ఆర్థిక పరిస్థితులు అతలాకుతలమయిందని గుర్తుచేశారు. ఈ పరిస్థితుల్లోనూ అటు సంక్షేమానికి పెద్దపీట వేస్తూనే ఇటు మార్కాపురం పట్టణంలోని షాదీ ఖానా నిర్మాణానికి వైసీపీ సర్కార్ నిధులు కేటాయిస్తూ వచ్చిందన్నారు. దాదాపు నిర్మాణం పూర్తయ్యే దశకు ముందు ఎన్నికలు రావడం పనులు ఆగిపోవడం జరిగిందన్నారు. ఈ షాదీ ఖానా నిర్మాణానికి గిద్దలూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మార్కాపురం ఇన్చార్జ్ అన్నా రాంబాబు కూడా స్వంతంగా నిధులు కేటాయించి వాటిని పూర్తిచేసేందుకు ప్రయత్నించారని,కానీ అంతలోనే ఎన్నికల కోడ్ రావడం పనులు ఆగిపోవడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ లోపు మోసపూరిత హామీలతో టీడీపీ నాయకత్వంలోని కూటమి సర్కార్ వచ్చిందని ఆయన పేర్కొన్నారు. అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం విమర్శలు మాని షాదీ ఖానా నిర్మాణం పూర్తి చేసి ముస్లిం ల మన్ననలు పొందేందుకు కృషి చేయాలన్నారు. తమ వైసీపీ ప్రభుత్వం హయాంలో విమర్శలను పక్కనపెట్టి ప్రజా ప్రయోజనాలకే పెద్ద పీటవేశామని ఆయన గుర్తుచేశారు. వెలిగొండ ప్రాజెక్ట్ పూర్తి చేయడానికి కృషి చేసిందన్నారు. వైసీపీ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. కరోనా పరిస్థితులు రాకపోయివుంటే మార్కాపురం పట్టణంలో షాదీ ఖానా నిర్మాణం పనులు వైసీపీ ప్రభుత్వం ఎపుడో పూర్తిచేసేదని ఆయన పేర్కొన్నారు. మెడికల్ కాలేజీలను పిపిపి విధానం అంటూ తీసుకు వచ్చిన జీవో పేద ప్రజల కు అంత ఉపయోగకరం లేదని పేర్కొన్నారు. 15 సంవత్సరాలు ముఖ్యమంత్రి గా ఉన్న చంద్రబాబు నాయుడు చేయని సంక్షేమం వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి ఐదు సంవత్సరాలలోనే చేసి చూపారని గుర్తు చేశారు.. ప్రతిపక్షాలపై విమర్శలు మాని అభివృద్ధిపై దృష్టి సారించాలని కూటమి ప్రభుత్వానికి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ విజ్ఞప్తి చేశారు......

# అడ్డగోలు ప్రతిపాదనలకు చెక్


**బీచ్‌రోడ్డులో చేపట్టిన పనులపై విజిలెన్స్ విచారణ కోరదాం**
**జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ నిర్ణయం**
**గతానికి భిన్నంగా వాడీవేడిగా సమావేశం**
**అజెండాలోని 248 అంశాలు ఆమోదం, 34 వాయిదా**
**ఏయూ ఇంజనీరింగ్ మైదానంలో రాళ్ల తొలగింపునకు రూ.14 లక్షలు ఖర్చా!**
**అధికారులను నిలదీసిన మేయర్, సభ్యులు**
**బీచ్‌రోడ్డులో అనధికార దుకాణాలపై సర్వేకు ఆదేశం**




విశాఖపట్నం, డిసెంబరు 6 జీవీఎంసీ మేయర్ పీలా శ్రీనివాసరావు అధ్యక్షతన శనివారం జరిగిన స్టాండింగ్ కమిటీ సమావేశం గతానికి భిన్నంగా వాడీవేడిగా సాగింది. గతంలో అజెండాలోని అంశాలపై మొక్కుబడిగా చర్చించి ఆమోదించేస్తుండేవారు. అలాగే రెండు, మూడు గంటల్లోనే సమావేశం ముగించేసేశారు. కానీ, ఈసారి ఉదయం 11 నుంచి సాయంత్రం ఆరు గంటల వరకూ చర్చించారు. జీవీఎంసీ పాత కౌన్సిల్‌హాలులో శనివారం సమావేశమైన స్టాండింగ్ కమిటీ ప్రధాన అజెండాలోని 257 అంశాలతోపాటు టేబుల్ అజెండాలోని 30 అంశాలపై సుదీర్ఘంగా చర్చించింది. ప్రధాన అజెండాలోని 216 అంశాలను ఆమోదించిన కమిటీ 34 అంశాలను సరైన వివరాలు సమర్పించాలని కోరుతూ వాయిదా వేసింది. యోగాంధ్ర సందర్భంగా బీచ్‌రోడ్డులో ఫుట్‌పాత్‌లు, కెర్బ్‌లకు రంగులు వేయడం, శుభ్రం చేయడం, వాహనాల పార్కింగ్‌కు మార్జిన్ వేయడం వంటి నాలుగు అంశాల్లో అవినీతి జరిగినట్టు ఆరోపణలు ఉన్నందున వాటిపై విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విచారణ కోరాలని నిర్ణయించింది. అలాగే యోగాంధ్ర సందర్భంగా ఏయూ ఇంజనీరింగ్ మైదానంలో ఏర్పాటుచేసిన హెలీపాడ్ పరిసరాల్లో ఉన్న కఠినమైన రాళ్లను తొలగించామని అందుకోసం సుమారు రూ.14 లక్షలు బిల్లు చెల్లించాలని కోరుతూ అజెండాలో చేర్చిన మూడు అంశాలపై సభ్యులు అనుమానం వ్యక్తం చేయడంతో వాటిని స్వయంగా పరిశీలించిన తర్వాతే నిర్ణయం తీసుకోవాలని సభ్యులు నిర్ణయించారు. అలాగే బీచ్‌రోడ్డులోని స్విలర్ స్వాన్ రెస్టారెంట్‌కు అదనంగా 460 చదరపు గజాలు ఇచ్చే అంశాన్ని పూర్తిగా రద్దు చేస్తున్నట్టు ప్రకటించిన మేయర్, ఆ స్థలంలో జీవీఎంసీయే స్వయంగా దుకాణాలు ఏర్పాటుచేసి వేలం నిర్వహించేలా ప్రతిపాదనలు తయారుచేయాలని ఆదేశాలు జారీచేశారు. టేబుల్ అజెండాలోని 30 అంశాలు వార్డుల్లో అభివృద్ధికి సంబంధించినవే కావడంతో వాటిని కమిటీ ఏకగ్రీవంగా ఆమోదించింది.

యోగాంధ్ర సందర్భంగా బీచ్‌రోడ్డులో ఏర్పాటుచేసిన పోర్టబుల్ టాయిలెట్లకు రూ.16 వేల చొప్పున అద్దె చెల్లించాలంటూ ప్రజారోగ్యం విభాగం అధికారులు రూ.1.62 కోట్ల మేర బిల్లు పెట్టారు. ఇందుకు సంబంధించిన 26 అంశాలపై తీవ్ర ఆరోపణలు వచ్చాయి. రూ.నాలుగు వేల అద్దెకు గతంలో పోర్టబుల్ టాయిలెట్లను జీవీఎంసీ తీసుకుంటే..ఇప్పుడు ఏకంగా నాలుగు రెట్లు పెంచేయడం వెనుక పెద్దఎత్తున అవినీతి జరిగిందనే ప్రచారంపై 'ఆంధ్రజ్యోతి'లో వరుస కథనాలు వెలువడిన విషయం తెలిసిందే. దీంతో కమిటీ చైర్మన్ హోదాలో మేయర్‌తోపాటు సభ్యులు పది మంది కూడా తీవ్రస్థాయి ఆరోపణలు ఉన్నందున సమగ్ర వివరాలు అందజేసిన తర్వాతే నిర్ణయం తీసుకోవాలని నిర్ణయించారు. అలాగే భీమిలిలో చెత్త బదిలీ స్టేషన్ (జీటీఎస్)లో ఏర్పాటుచేసిన సీసీఎస్ ప్రాజెక్టును ప్రారంభించి ఏడాది అయిన తర్వాత ఇప్పుడు టెండర్లు పిలవడంపై 'ఆంధ్రజ్యోతి'లో కథనం ప్రచురితమవ్వడంతో కమిటీ సభ్యులు దీనిపై అధికారులను నిలదీశారు. సీసీఎస్ ప్రాజెక్టును కమిటీ పరిశీలించిన తర్వాత దీనిపై నిర్ణయం తీసుకోవాలని నిర్ణయించారు. ఏయూ ఇంజనీరింగ్ మైదానంలో రూ.14 లక్షలు ఖర్చుతో రాళ్లు తొలగించినట్టు ఇంజనీరింగ్ అధికారులు ప్రతిపాదనలు పెట్టడంపై కమిటీ సభ్యులు అవాక్కయ్యారు. ఏయూలో గతంలో ఎన్నోముఖ్యమైన సమావేశాలు, సదస్సులు జరిగాయని, అప్పుడు లేని రాళ్లు యోగాంధ్ర సమయంలో ఎలా వచ్చాయంటూ నిలదీశారు. బీచ్‌రోడ్డులో అనధికార దుకాణాలు వెలుస్తున్నాయని, వాటివల్ల జీవీఎంసీకి పైసా ఆదాయం రావడం లేదు కాబట్టి, అలాంటి దుకాణాలు ఎన్ని ఉన్నాయో సర్వే చేసి అందజేయాలని అధికారులను మేయర్ ఆదేశించారు. గెడ్డల్లో పూడికతీతకు జీవీఎంసీకి సొంతంగా జేసీబీలు, బాప్‌కాట్‌లు ఉండగా, అద్దెకు యంత్రాలు తీసుకుంటున్నట్టు చూపించి బిల్లులు చెల్లించడం సరికాదని, ఇకపై అలాంటి ప్రతిపాదనలు పెట్టవద్దని ప్రజారోగ్యం, మెకానికల్ విభాగం అధికారులకు స్పష్టంచేశారు. ఏదైనా పనిచేస్తే ఏడాది తర్వాత బిల్లుకు ప్రతిపాదన పెడుతున్నారని, దీనివల్ల అనుమానాలు వ్యక్తమవుతున్నాయని, ఇకపై నెల రోజుల్లో బిల్లు పెట్టాల్సిందేనని స్పష్టంచేశారు. కుక్కలకు ఆపరేషన్లు చేసే అంశంపై సభ్యులు అనుమానాలు వ్యక్తంచేయడంతో, వాటికి సంబంధించిన ఆధారాలను చూపిస్తామని అధికారులు సమాధానం ఇవ్వడంతో వాటిని ఆమోదించారు. పారిశుధ్య నిర్వహణకు తాత్కాలిక సిబ్బందిని నియమించినట్టు చూపించి బిల్లు పెట్టడంపై కమిటీలో వాడీవేడిగా చర్చ జరిగింది. ఈ వ్యవహారంలో ఆరోపణలు వస్తున్నందున, ఎవరిని విధుల్లోకి తీసుకున్నారో వారి గుర్తింపుకార్డులు, ఆధార్ కార్డులను కూడా ఫైల్‌లో పెట్టాలని మేయర్ ఆదేశించారు. నగరంలో అమూల్ సంస్థకు స్థలాల అద్దెను రెన్యువల్ చేసే అంశంపై చర్చ సందర్భంగా ఇకపై స్థానిక డెయిరీలకు అవకాశం కల్పించేలా ప్రతిపాదనలు తయారుచేయాలని జోన్-3 కమిషనర్‌కు మేయర్ సూచించారు. ఈ సమావేశంలో కమిటీసభ్యులతోపపాటు అన్నివిభాగాల అధికారులు పాల్గొన్నారు.

# డోజ్కో కంపెనీ డైరెక్టర్లు స్పీకర్‌తో భేటీ



నర్సీపట్నం, డిసెంబరు 6 మైనింగ్, నిర్మాణ రంగాల్లో వినియోగించే ఎర్త్ మూవర్స్ యంత్ర పరికరాలు, విడిభాగాలు తయారు చేసే 'డోజ్కో ఇండియా ప్రైవేటు లిమిటెడ్' కంపెనీ డైరెక్టర్లు శనివారం నర్సీపట్నం వచ్చి శాసన సభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడుని ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వంగా కలిశారు. మాకవరపాలెం మండలంలో రూ.1,234 కోట్లు పెట్టుబడితో ఎర్త్‌మూవర్స్ యంత్ర పరికరాలు, విడిభాగాలు తయారీ చేసే పరిశ్రమను ఏర్పాటు చేయడానికి డోజ్కో ఇండియా ప్రైవేటు లిమిటెడ్ కంపెనీకి ప్రభుత్వం ఇటీవల 150 ఎకరాలు కేటాయించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కంపెనీ డైరెక్టర్లు ఆర్‌కే బంగారు, ఎన్‌జీ బంగారు స్పీకర్ అయ్యన్నపాత్రుడుని కలిసి పరిశ్రమ ఏర్పాటుపై చర్చించారు. పరిశ్రమ ఏర్పాటుకు సహకరించిన సీఎం చంద్రబాబు, స్పీకర్ అయ్యన్నపాత్రుడుకి వారు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ, మాకవరపాలెం మండలంలో భారీ పరిశ్రమ ఏర్పాటుతో ఈ ప్రాంతం అభివృద్ధి చెందడమే కాకుండా, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. స్పీకర్‌ను కలిసిన వారిలో డోజ్కో జనరల్ మేనేజర్ చంద్రశేఖర్, ఆర్డీవో వీవీరమణ, తహశీల్దార్ రామారావు వున్నారు.

# మానవత్వం చాటుకున్న మున్సిపల్ ఉద్యోగి



**క్రైమ్ కౌంటర్ న్యూస్ ....ప్రకాశం జిల్లా....** మానవత్వం చాటుకున్న మున్సిపల్ ఉద్యోగి మార్కాపురం పురపాలక సంఘం నందు రెవెన్యూ ఇన్స్పెక్టర్ గా పని చేయుచున్న షేక్ టపా ఖాదర్ వలి వారు ఈరోజు మార్కాపురం పట్టణంలోని కందుల ఓబుల్ రెడ్డి ఆసుపత్రి నందు ఒక గర్భిణీ మహిళకు కు అత్యవసరంగా "%ూా%" పాజిటివ్ రక్తం అవసరము కాగా వారి బంధువులు దాతల కోసం వాట్సాప్ గ్రూప్ లో పోస్ట్ చేయగా వెంటనే స్పందించిన మున్సిపల్ రెవిన్యూ ఇన్స్పెక్టర్ టపా వలి గారు సదరు ఆసుపత్రి వద్దకు వెళ్లి మహిళకు కావలసిన "%ూా%" పాజిటివ్ రక్తమును ఇచ్చి మానవత్వాన్ని చాటుకున్నారు అయినవాళ్లే మనకెందుకులే అని దూరంగా ఉండే ఈ రోజుల్లో నిమిషాల వ్యవధిలో స్పందించి ఇలా రక్తదానం చేయడం కొంతమందికే సాధ్యమని వారి బంధువులు అతనికి కృతజ్ఞతలు తెలిపినారు అలాగే ఈ విషయంపై టపావలి గారు మాట్లాడుతూ ఇప్పటికి తన స్నేహితులకు ఆఫీసు సిబ్బందికి మరియు ఇతరులకు ఎనిమిది సార్లు రక్తదానం చేశానని అలాగే ఎంత ఎక్కువ సార్లు రక్తదానం చేస్తే అంత ఆరోగ్యంగా ఉంటారని అలాగే రక్తదానం చేయుటకు ముఖ్యంగా యువకులు ముందుకు రావాలని తెలిపారు.....

# రీల్ కోసమే హత్య

**నవీన్‌రెడ్డి హత్య కేసులో కీలక మలుపు**
**ఇన్‌స్టా రీల్ వేరొకరి ఫోన్‌లో చూడొద్దన్నందుకు కోపం**
**తనకే ఎదురుచెప్పాడని నవీన్‌పై సాయి సీసాతో దాడి**
**హత్య అనంతరం తెలంగాణాలోకి పరార్**
**సూర్యాపేట, ఖమ్మంలో ఉన్నట్టు సమాచారం**



విజయవాడ, డిసెంబరు 6: ఇన్‌స్టాలో ఓ రీల్ కోసమే సస్పెక్ట్ షీటర్ అలవల నవీన్‌రెడ్డిని గద్దె సాయికృష్ణ అలియాస్ పిల్ల సాయి హత్య చేశాడా? అంటే అవుననే సమాధానమే వస్తుంది. సాయి పుట్టినరోజు సందర్భంగా గురువారం రాత్రి ధర్మవరప్పాడు తండా చప్టాపై మందు పార్టీ చేసుకున్నారు. ఈ పార్టీలో నవీన్‌రెడ్డి, అన్వేష్, నందకిషోర్‌తో పాటు మరికొంతమంది ఉన్నారు. వారంతా కలిసి బీరులు, మద్యంతో పార్టీ ఏర్పాటు చేసుకున్నారు. పుట్టినరోజు సందర్భంగా సాయి తన రీల్స్‌ను ఇన్‌స్టాలో పోస్టు చేశాడు. పార్టీలో ఉన్న మరో యువకుడి ఫోన్ తీసుకుని సాయి తన రీల్స్‌ను చూసుకుంటున్నాడు. కొద్దిసేపటికి నవీన్‌రెడ్డి ఆ ఫోన్‌ను ఆ యువకుడికి ఇవ్వమని చెప్పాడు. ఆ రీల్స్‌ను సాయి ఫోన్‌లో చూసుకోవాలని సూచించాడు. ఇలా రెండు, మూడుసార్లు చెప్పేసరికి సాయికి కోపం వచ్చింది. నవీన్ తనకే ఆదేశాలు ఇస్తాడా.. అని కోపోద్రిక్తుడయ్యాడు. ఇద్దరి మధ్య మాటామాటా పెరిగి నవీన్, సాయి మధ్య ఘర్షణ మొదలైంది. వెంటనే చప్టాపై ఉన్న బీరు సీసాను పగలగొట్టి నవీన్‌పై ఇష్టానుసారంగా దాడి చేసి చంపేశాడు.

**పరారీలో..**

ఈ హత్య కేసులో ప్రధాన నిందితుడు గద్దె సాయికృష్ణ అలియాస్ పిల్ల సాయి ఎక్కడున్నాడు? నవీన్‌రెడ్డి హత్య తర్వాత తెలంగాణాలోకి పారిపోయాడా? సెల్‌ఫోన్ స్విచ్ఛాఫ్ చేసుకుని, వేర్వేరు నెంబర్ల నుంచి స్నేహితులకు ఫోన్లు చేస్తున్నాడా? అంటే దర్యాప్తు బృందాలు అవుననే అంటున్నాయి. హత్య తర్వాత అక్కడి నుంచి తెలంగాణాలోకి పారిపోయాడని తెలిసింది. సూర్యాపేట, ఖమ్మం జిల్లాల్లో సంచరిస్తున్నట్టు పోలీసులకు సమాచారం అందింది. సూర్యాపేటలోని ఓ లాడ్జీలో బస చేశాక ఖమ్మం పారిపోయినట్టు దర్యాప్తు బృందాలు గుర్తించాయి. అక్కడి నుంచి సెల్‌ఫోన్‌ను స్విచ్ఛాఫ్ చేసుకున్నాడు. వేర్వేరు నెంబర్ల నుంచి చిల్లకల్లులో ఉన్న స్నేహితులకు ఫోన్లు చేసి డబ్బు పంపమని అడుగుతున్నాడని తెలిసింది.

**ఎక్కడున్నా గ్యాంగ్ తయారీ**

సాయి విజయవాడలోనే కాదు.. ఎక్కడున్నా ఒక గ్యాంగ్‌ను తయారు చేసుకుంటాడు. రాణిగారితోటలో పదిమంది యువకులను చేరదీసి ఒక గ్యాంగ్‌గా ఏర్పడ్డాడు. వారికి గంజాయిని అలవాటు చేశాడు. దారినపోయే జనాన్ని బెదిరించి, డబ్బు వసూలుచేసి వారికి సమకూర్చాడు. ఆ యువకులతో గంజాయి విక్రయాలు చేయించేవాడు. ఈ గ్యాంగ్ మొత్తాన్ని కృష్ణలంక పోలీసులు గంజాయి కేసుల్లో జైళ్లకు పంపారు. గోవా నుంచి చిల్లకల్లు చేరుకున్న నవీన్‌రెడ్డి, సాయి ఒకే గదిలో నివాసం ఉంటున్నారు. అక్కడ కూడా కొత్త గ్యాంగ్‌ను తయారు చేసినట్టు తెలుస్తోంది. గురువారం సాయి పుట్టినరోజు సందర్భంగా చిల్లకల్లులో 50 మంది యువకులు 'హ్యాపీ బర్త్‌డే సాయి అన్న' అంటూ ఫొటోలను వాట్సాప్ స్టేటస్‌లో పెట్టుకోవడమే ఇందుకు నిదర్శనం.

# సినిమా



## ఎందుకని ఆయన ఒక్కడే..!!

సుడిగాలి సుధీర్.. జబర్దస్త్ ద్వారా కమెడియన్ గా ప్రేక్షకులను మనస్సులో స్థానం సంపాదించుకున్నాడు. జబర్దస్త్ కంటే ముందు మ్యాజిక్ షోస్ ద్వారా పాపులర్ అయిన సుధీర్ ఆతర్వాత జబర్దస్త్ లోకి అడుగుపెట్టాడు. ఆతర్వాత మెల్లగా టీమ్ లీడర్ అయ్యింది తన కామెడీతో ప్రేక్షకులను ఆకట్టుకున్నాడు. అలాగే సినిమాల్లోనూ ఛాన్స్ లు అందుకున్నాడు. పలు సినిమాల్లో చిన్న చిన్న పాత్రలు చేసిన సుధీర్ ఆతర్వాత హీరోగా మారాడు. సుదీర్ హీరోగా వేర్ ఈజ్ విద్యా బాలన్ , నేనోరకం, సాఫ్ట్‌వేర్ సుధీర్, 3 మంకీస్, జ, కోతల రాయుడు, వాంటెడ్ పండుగాడ్, కాలింగ్ సహస్త్ర వంటి సినిమాల్లో నటించాడు. ఇక ఇప్పుడు గోట్ అనే సినిమాతో పేక్షకుల ముందుకు రానున్నాడు. చిత్రాన్ని జైశ్నవ్ ప్రొడక్షన్, మాహాతేజ క్రియేషన్స్‌లో మొగుళ్ళ చంద్రశేఖర్ నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ ఆకట్టుకున్నాయి. చాలా రోజులుగా సైలెంట్ గా షూటింగ్ జరుపుకుంటున్న ఈ మూవీ త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ మధ్య ఓ వివాదంలోనూ ఇరుక్కున్నాడు సుధీర్. ఇదంతా పక్కన పెడితే సోషల్ మీడియాలో సుధీర్ కు మంచి క్రేజ్ ఉంది. స్టార్ హీరోలకు సామానంగా సుధీర్ కు ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. ఇక సుధీర్ కూడా సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటాడు. తన సినిమాలతో పాటు వ్యక్తిగత విషయాలను కూడా పంచుకుంటూ ఉంటాడు. ఇదిలా ఉంటే ఇన్ స్టా గ్రామ్ లో సుధీర్ ను చాలా మంది ఫాలో అవుతున్నారు. 1.4 మిలియన్ ఫాలోవర్స్ ఉన్నారు. అయితే సుదీర్ మాత్రం ఒకే ఒక్కరిని ఫాలో అవుతున్నాడు. అది ఎవరినో తెలుసా.. సుధీర్ ఇన్ స్టాలో మెగాస్టార్ చిరంజీవిని ఒక్కరిని మాత్రమే ఫాలో అవుతున్నాడు. సుధీర్ కు చిరంజీవి అంటే ఎంత ఇష్టమో ప్రత్యేకించి చెప్పాల్సిన అవసరం లేదు.





## ఈ విషయాలు తెలిస్తే అస్సలు వదలరు..

వంటకాలకు అద్భుతమైన రుచిని, సువాసనను ఇచ్చే కొత్తిమీర.. కేవలం గార్నిష్ వస్తువు మాత్రమే కాదు. ఇది అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉన్న ఒక శక్తివంతమైన హెర్బ్. ముఖ్యంగా కొత్తిమీర ఆకులు, వాటి విత్తనాలలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. కొత్తిమీరను ఆహారంలో భాగంగా చేసుకోవడం లేదా కొత్తిమీర నీరు తాగడం వల్ల కలిగే ప్రధాన ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. బరువు తగ్గడంలో దాని పాత్ర గురించి తెలుసుకుందాం.

రక్తంలో చక్కెర నియంత్రణ: కొత్తిమీరలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండటం వలన ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. డయాబెటిస్ ఉన్నవారికి ఇది చాలా మంచిది.

గుండె, మెదడు, చర్మ ఆరోగ్యం: దీనిలోని పోషకాలు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంతో పాటు మెదడు పనితీరుకు తోడ్పడతాయి. యాంటీఆక్సిడెంట్లు చర్మ ఆరోగ్యాన్ని కూడా కాపాడతాయి.

ఇన్ఫెక్షన్ల నివారణ: కొత్తిమీర నీరు తాగడం వలన సాల్మొనెల్లా వంటి హానికరమైన సూక్ష్మక్రిములతో పోరాడటానికి శరీరం సిద్ధమవుతుంది. ఇది ఆహారం ద్వారా వచ్చే అనారోగ్యాలు, ఇతర ఇన్ఫెక్షన్లను నివారించడంలో మంచిది.

బరువు తగ్గడంలో కొత్తిమీర పాత్ర

బరువు తగ్గాలని ప్రయత్నించే వారికి కొత్తిమీర ఒక గొప్ప సహజ ఔషధంలా పనిచేస్తుంది.

జీర్ణక్రియ మెరుగు: బరువు తగ్గడానికి మంచి జీర్ణక్రియ చాలా అవసరం. కొత్తిమీర నీరు తాగడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడి, తీసుకున్న ఆహారం సరిగ్గా జీర్ణమయ్యేలా చేస్తుంది.

మెరుగైన జీవక్రియ: కొత్తిమీర నీరు తాగడం వలన శరీర జీవక్రియ రేటు మెరుగుపడుతుంది. దీని ఫలితంగా కేలరీలను వేగంగా కరిగించుకోవడానికి సహాయపడుతుంది. ఇది సులభంగా బరువు తగ్గడానికి దారితీస్తుంది.

ఆకలిని తగ్గిస్తుంది: కొత్తిమీర నీరు తాగడం వలన ఆకలి తగ్గుతుంది. దీనిని తాగడం ద్వారా మీరు అధిక కేలరీల ఆహారాలు మరియు స్నాక్స్ తీసుకోవడం తగ్గిపోతుంది. తద్వారా బరువును సమర్థవంతంగా నియంత్రించుకోవచ్చు.

కొవ్వు తొలగింపు: కొత్తిమీర శరీరంలో పేరుకుపోయిన అనవసరమైన కొవ్వును తొలగించడానికి సహాయపడుతుంది.

కొత్తిమీర గింజల ప్రత్యేకత

కొత్తిమీర ఆకులే కాకుండా కొత్తిమీర గింజలు కూడా ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. వీటిలో చాలా ఫైబర్ ఉంటుంది. వీటిని తినడం వల్ల కడుపు నిండిన భావన ఎక్కువసేపు ఉంటుంది. ఆకలి తగ్గుతుంది. ఇది కూడా పరోక్షంగా బరువు తగ్గడానికి సహాయపడుతుంది.

కొత్తిమీర ఆకులు, విత్తనాలను రోజూ ఆహారంలో చేర్చుకోవడం ద్వారా మీరు అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు. ముఖ్యంగా కొత్తిమీర నీటిని క్రమం తప్పకుండా తాగడం ద్వారా మీ బరువు తగ్గించే లక్ష్యాన్ని త్వరగా చేరుకోవచ్చు.




## చలికాలంలో రోజూ తాగితే ఎంత హాయో..

శీతాకాలంలో శరీరాన్ని వెచ్చగా ఉంచుకోవడం చాలా ముఖ్యం. ఎందుకంటే చలి వల్ల శరీర ఉష్ణోగ్రత తగ్గుతుంది. దీంతో మన శరీర రోగనిరోధక శక్తి తగ్గుతుంది. దాని వల్ల మనం త్వరగా సీజనల్ వ్యాధుల భారీన పడుతాం. కాబట్టి ఈ వ్యాధుల నుంచి మనల్ని మనం రక్షించుకొని.. శరీరాన్ని వెచ్చగా ఉంచుకునేందుకు కొన్ని పానియాలు తీసుకోవాల్సి ఉంటుంది. అవి మీ శరీరాన్ని వెచ్చగా ఉంచడంతో పాటు ఆరోగ్యంగా ఉంటాయి. రోగనిరోధక శక్తిని కూడా పెంచుతాయి.

చలికాలంలో శరీరాన్ని వెచ్చగా ఉంచే పానీయాలు ఇవే

అల్లం, పసుపు టీ: అల్లం, పసుపుతో తయారు చేసిన టీ తాగడం వల్ల.. అది మన శరీరాన్ని లోపలి నుండి వేచ్చగా ఉంచుతుంది. అంతేకాకుండా రోగనిరోధక శక్తిని పెంచుతుంది. దాంతో పాటు జలుబు, దగ్గు వంటి సీజనల్ వ్యాధులను దూరం చేస్తుంది. కాబట్టి ఈ శీతాకాలంలో ఈ టీ తాగండి.

పసుపు పాలు: పసుపు పాలు శరీరాన్ని వెచ్చగా ఉంచడమే కాకుండా, దగ్గు, జలుబు వంటి సమస్యలను దూరంగా ఉంచడంలో సహాయపడుతాయి. జలుబు వల్ల కలిగే ఛాతీ నొప్పిని కూడా ఇది తగ్గిస్తుంది. కాబట్టి రోజూ ఉదయం లేదా.. రాత్రి పడుకునే ముందు వీటిని తాగడం ఎంతో ఉత్తమంగా ఉంటుంది.

జీలకర్ర నీరు: శీతాకాలంలో శరీరాన్ని వెచ్చగా ఉంచడానికి జీలకర్ర నీరు కూడా మంచి ఎంపిక. జీలకర్ర నీటిని తయారు చేయడానికి, ఒక టీస్పూన్ జీలకర్రను ఒక గ్లాసు నీటిలో రాత్రంతా నానబెట్టండి. మరుసటి రోజు ఆ నీటిని మరిగించి త్రాగాలి. ఇలా చేయడం ద్వారా మనం ఎంతో ఆరోగ్యంగా కూడా ఉండవచ్చు.

బెల్లం, జీలకర్ర నీరు: శీతాకాలంలో మీ శరీరాన్ని లోపలి నుండి వెచ్చగా ఉంచడానికి, శరీర బలాన్ని కాపాడుకోవడానికి మీరు బెల్లం, జీలకర్ర నీరు ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయి. అంతేకాదు ఈ నీరు జీవక్రియను మెరుగుపర్చడంతో పాటు బరువు తగ్గడంలో సహాయపడుతుంది.

## గిల్ ఫిట్‌నెస్ పరీక్షలో విజయం..

భారత క్రికెట్ టీమ్‌కు ఒక మంచి పుర్తి తెలిసింది. టెస్ట్ మరియు %ాణ×% ఫార్మాట్‌లలో కెప్టెన్‌గా వ్యవహరిస్తున్న షుభ్‌మాన్ గిల్, తాజాగా గాయం నుంచి పూర్తిగా కోలుకున్నారు. దక్షిణాఫ్రికా పర్యటన సమయంలో జరిగిన తొలి టెస్ట్ మ్యాచ్‌లో గాయపడిన గిల్, ఆ తర్వాత రెండో టెస్టు మరియు %ాణ×% సిరీస్‌లకు దూరంగా ఉండటం తెలిసింది. ఈ గాయం కారణంగా టీమ్ మేనేజ్‌మెంట్‌కు కొంత ఇబ్బంది కలిగించినప్పటికీ, గిల్ యొక్క తీవ్రమైన పునరావృత్తి ప్రయత్నాలు ఇప్పుడు ఫలితాలు ఇస్తున్నాయి. క్రీడా వర్గాల సమాచారం ప్రకారం, గిల్ యొక్క మానసిక ధైర్యం మరియు శారీరక కృషి ఈ కోలుకోవడానికి ముఖ్య కారణాలుగా నిలిచాయి.

%దీజజ×% సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ద్వారా నిర్వహించిన ఫిట్‌నెస్ పరీక్షల్లో గిల్ పూర్తి మార్కులు సాధించారు. ఈ సంస్థ జారీ చేసిన అధికారిక ఫిట్‌నెస్ సర్టిఫికెట్, గిల్ యొక్క పూర్తి ఆరోగ్యాన్ని ధృవీకరిస్తోంది. గాయం తర్వాత అనుసరించిన రిహాబ్ ప్రోగ్రామ్‌లో ఫిజియోథెరపీ, స్ట్రెంగ్త్ ట్రైనింగ్ మరియు మెడికల్ మానిటరింగ్‌లు కీలక పాత్ర పోషించాయి. మెడికల్ టీమ్, గిల్‌ను బహుళ దశల పరీక్షలకు గురిచేసి, అతడి శరీరం మరోసరి మ్యాచ్‌లకు సిద్ధమేనని నిర్ధారించింది. ఈ సర్టిఫికెట్ జారీతో గిల్ యొక్క కెప్టెన్సీ బాధ్యతలు మరింత బలపడతాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

ఈ నెల 9వ తేదీ నుంచి దక్షిణాఫ్రికాతో జరగనున్న 20 సిరీస్‌కు గిల్ పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంటారు. ఈ సిరీస్ భారత్ 20 వరల్డ్ కప్ సన్నాహకాలంగా పరిగణించబడుతోంది, కాబట్టి గిల్ యొక్క తిరిగి వచ్చే దృశ్యం టీమ్ మోరాల్‌ను గణనీయంగా పెంచుతుంది. గాయం కారణంగా మిస్ అయిన మ్యాచ్‌లు గిల్‌కు మరింత ఉత్సాహాన్ని కలిగించాయని, అతడు ప్రాక్టీస్ సెషన్‌లలో అసాధారణ ప్రదర్శన చూపిస్తున్నాడని కోచింగ్ స్టాఫ్ వెల్లడి చేసింది. 20 ఫార్మాట్‌లో గిల్ యొక్క ఆక్రమణాత్మక బ్యాటింగ్ స్టైల్, టీమ్‌కు గొప్ప బూస్ట్‌గా మారనుంది. ఈ సిరీస్‌లో అతడి ప్రదర్శన, భవిష్యత్ టూర్నమెంట్‌లకు మార్గదర్శకంగా ఉంటుందని అంచనా.

గిల్ యొక్క తిరిగి వస్తున్నారనే వార్త, భారత క్రికెట్ అభిమానుల్లో ఉత్సాహాన్ని రేకెత్తిస్తోంది. ఈ గాయం అనుభవం, గిల్‌కు మరింత అనుభవాన్ని, ధైర్యాన్ని చేకూర్చిందని నిపుణులు చెబుతున్నారు. యొక్క మెడికల్ సపోర్ట్ వ్యవస్థ ప్రస్తుతం అతి శ్రేష్ఠ స్థాయిలో ఉందని, ఇలాంటి సందర్భాల్లో ఆటగాళ్లను త్వరగా కోలుకోనివ్వడంలో సహాయపడుతోందని తెలుస్తోంది. దక్షిణాఫ్రికా 20 సిరీస్ తర్వాత, గిల్ టెస్ట్ మరియులలో కూడా తన స్థానాన్ని మరింత బలోపేతం చేసుకోవచ్చని ఆశలు వ్యక్తమవుతున్నాయి. మొత్తంగా, ఈ అప్‌డేట్ భారత క్రికెట్‌కు ఒక సానుకూల సంకేతంగా మారింది.



## ఇండియా బౌలింగ్ సంక్షోభం ఎందుకు? రవి శాస్త్రి షాకింగ్ కామెంట్స్..!

సౌత్ ఆఫ్రికాతో జరుగుతున్న వన్డే సిరీస్‌లో టీమ్ ఇండియా బౌలింగ్ యూనిట్ తీవ్రంగా డౌన్ అవుతోంది. హోస్ట్ టీమ్ బ్యాటింగ్ లైనప్‌ను అడ్డుకోవడంలో ఇండియన్ పేసర్లు, స్పిన్నర్లు ఏమీ చేయలేకపోతున్నారు. మ్యాచ్‌లలో హై స్కోరింగ్ ట్రెండ్ కనిపిస్తుండగా, బౌలర్లు రన్‌లు లీక్ చేస్తూ జట్టును ఆడ్డంలో పడేస్తున్నారు. ఈ సమస్యలు ఇండియా ఓపెనింగ్ బ్యాటింగ్‌కు మద్దతుగా ఉన్నప్పటికీ, బౌలింగ్ లోపాలు సిరీస్ ఫలితాన్ని ప్రభావితం చేస్తున్నాయి. మాజీ కోచ్ రవిశాస్త్రి ఈ విషయంపై తన అభిప్రాయాన్ని బహిర్గటించారు.

జస్ప్రీత్ బుమ్రా వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌పై రవిశాస్త్రి ఘాటైన వ్యాఖ్యలు చేశారు. "బుమ్రా అసలైన గ్రేట్ బౌలర్. అతని సామర్థ్యాన్ని సరిగ్గా ఉపయోగించుకోవాలంటే జట్టు మేనేజ్‌మెంట్‌కు మెరుగైన మెదడు అవసరం" అంటూ పరోక్షంగా విమర్శించారు. బుమ్రా లాంటి ప్రపంచ స్థాయి పేసర్‌ను సరైన సమయంలో డెప్లాయ్ చేయకపోవడం జట్టు వైఫల్యానికి కారణమని ఆయన స్పష్టం చేశారు. ఈ వ్యాఖ్యలు క్రికెట్ వర్గాల్లో విస్తృత చర్చనీయాంశమైంది. రవిశాస్త్రి మాజీ కోచ్‌గా ఇండియా జట్టును గైడ్ చేసిన అనుభవం ఆయన అభిప్రాయాలకు బలం చేకూర్చుతోంది.

ఇంగ్లండ్ టూర్‌లో బుమ్రా మూడు టెస్ట్ మ్యాచ్‌లు మాత్రమే ఆడటం ఆసక్తికరం. ఆ టూర్‌లో అతను అద్భుతమైన పెర్ఫార్మెన్స్ చేసి జట్టుకు కీలకంగా నిలిచాడు, కానీ తర్వాతి మ్యాచ్‌ల నుంచి రెస్ట్‌కు గురయ్యాడు. ఈ నిర్ణయం బుమ్రా ఫిట్‌నెస్‌ను కాపాడటానికి తీసుకున్నదని అధికారులు చెబుతున్నారు. అయితే, ప్రస్తుత సౌత్ ఆఫ్రికా వన్డే సిరీస్‌లో అతను రెస్ట్‌లో ఉండటం జట్టు బౌలింగ్ బ్రిడ్జ్‌ను బలహీనపరుస్తోంది. బుమ్రా లేకుండా ఇతర పేసర్లు ఒత్తిడికి లొంగిపోతున్నారు.

ఈ సంఘటనలు ఇండియా క్రికెట్ బోర్డు వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్ విధానాలపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. బుమ్రా వంటి స్టార్ ప్లేయర్‌ను సరైన సమయంలో ఉపయోగించకపోతే, జట్టు భవిష్యత్తు పోటీల్లో ఇబ్బందులు ఎదుర్కొంటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. రవిశాస్త్రి వ్యాఖ్యలు మేనేజ్‌మెంట్‌ను పునర్విచారణకు గురిచేస్తాయని అంచనా. సిరీస్ మిగిలిన మ్యాచ్‌ల్లో ఇండియా బౌలర్లు మెరుగుపడాలంటే, బుమ్రా వంటి ఆస్తులను సమర్థవంతంగా ఉపయోగించాల్సిన అవసరం ఉంది.



Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Katikala Vara Prasad. at H.No. 1-94, Nekunampuram, Pokur, Prakasam, Andhra Pradesh - 523113. Editor. Katikala Vara Prasad. RNI- 2015/62250, Reg No: APTEL/25/A2843. Ph:9849707349 email:kvp6858@gmail.com